WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com
సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

బుధవారం | 25 | మార్చి | 2026 | పేజీలు : 12

## అధికారులు వినతుల పరిష్కారంలో వేగవంతంగా పని చేయాలి



**విజయనగరం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' మరియు 'రెవెన్యూ క్లినిక' కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు. రెవెన్యూ వినతులపై ఫోకస్: అందిన మొత్తం 202 వినతుల్లో అత్యధికంగా 93 రెవెన్యూ శాఖవే ఉన్నాయి.



2వ పేజీలో

## ఘనంగా హోం మంత్రి అనిత జన్మదిన వేడుకలు

- వేద పండితుల ఆశీర్వచనాలు, అభిమానుల శుభాకాంక్షలతో ఉత్సాహభరితంగా వేడుకలు
- నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు



## గత పొరపాట్లకు తావివ్వొద్దు

చందనోత్సవం సమీక్షలో గంటా

10వ పేజీలో



2వ పేజీలో

## క్షయ వ్యాధి నిర్మూలనకు కలసి కట్టుగా కృషి చేద్దాం : కలెక్టర్ హరేందిర ప్రసాద్



2వ పేజీలో

## స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డులలో 465 సేవలు



2వ పేజీలో

## గుండె వైద్య సేవల్లో మైలురాయి

- కేజీహెచ్ లో 2 కోట్ల హార్ట్ - లంగ్ మెషిన్ ప్రారంభం



12వ పేజీలో

## ప్రజా ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కారం చూపాలి

- ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి : ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

# గుండె వైద్య సేవల్లో మైలురాయి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** కింగ్ జార్జ్ హాస్పిటల్ , ఆంధ్ర మెడికల్ కాలేజ్ లోని కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగంలో ఆధునిక హార్ట్–లంగ్ మెషిన్ మరియు హీమోథెర్మ్ (టెంపరేచర్ కంట్రోల్ యూనిట్)ను మంగళవారం ప్రారంభించారు. సుమారు ?2 కోట్ల విలువైన ఈ పరికరాలను ఐసిఐసిఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ సి ఎస్ నిధులతో అందించింది. ఈ ఆధునిక యంత్రాలతో క్లిష్టమైన ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలను మరింత భద్రతతో, సమర్థంగా నిర్వహించే సామర్థ్యం ఆసుపత్రికి పెరుగుతుంది.ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక సంక్షేమ శాఖ మంత్రి మరియు విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేజీహెచ్ చరిత్రను ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా ప్రత్యేక కార్డియాలజీ మరియు కార్డియోథొరాసిక్ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి కేజీహెచ్ అని, ఇది దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దూరదృష్టి ఫలితమని తెలిపారు. మంత్రి కార్డియాలజీ విభాగానికి అదనంగా క్యాథ్ ల్యాబ్ మంజూరు చేయడం, సి ఎస్ ఆర్ ద్వారా కొత్త భవనాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యంత్రం ద్వారా క్లిష్ట గుండె శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించవచ్చు. అద్దె పరికరాలపై ఆధారపడకుండా ఖర్చులు తగ్గి, సేవలు నిరంతరంగా అందించవచ్చు. ముఖ్యంగా ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం కింద పేద రోగులకు ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా అందించబడుతాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ , ఎన్‌టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వైస్ చైర్మన్ సేత్‌శీ రాజు సుధాకర్ పాల్గొన్నారు. హాస్పిటల్ తరఫున సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి , ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి , డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ రాధా కృష్ణన్, డాక్టర్ జి. వసవి లత, డి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ ఆర్.వి.ఎస్. కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ , అసిస్టెంట్ డైరెక్టర్ విభాగాధిపతులు హాజరయ్యారు.

ఐసిఐసిఐ ఫౌండేషన్ నుండి శివ కుమార్ చిట్టిపోలు, శ్రీవర్ధన్ బొబేపల్లి, పక్కి వెంకట సాయి శంకర్, ఎం. రాజనీకాంత్ రెడ్డి, సురేంద్ర పురోహిత్ పాల్గొన్నారు. కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మణీత ఆమె బృందం చేసిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు

# క్షయ వ్యాధి నిర్మూలనకు కలిసి కట్టుగా కృషి చేద్దాం : కలెక్టర్ హరేందిర ప్రసాద్

ఒకటి తరువాయి

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 24 :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన క్షయ అవగాహన ర్యాలీ నీ మంగళవారం జిల్లా కలక్టరు ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు.మన జిల్లాలో గత సంవత్సరంలో 69,495 మందికి టిబి పరీక్షలు నిర్వహించగా 4,957 మందికి 2025వ సంవత్సరంలో వ్యాధి నిర్ధారణ జరిగి, మందులు వాడించడం జరిగిందని తెలిపారు. టిబి మందులు క్రమం తప్పకుండా 6 నెలలు వాడినట్లు అయితే వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. మందులు వాడకంలో నిర్లక్ష్యం వహిస్తే "మొండి క్షయ"గా పరిగణిస్తుందని తెలిపారు. "టిబి ముక్తి భారత్ అభియాన్"లో భాగంగా వలనరబుల్ పాపులేషన్ అయినటువంటి స్మోకర్స్, డయాబెటిస్, ఆల్కహాల్, 60o వయసు పైబడిన వారు, పాత టిబి కేసులు, వారి కాంటాక్ట్స్ మరియు టిఎంఐ 18 కంటే తక్కువ ఉన్నవారు అందరికీ టిబి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు."ప్రధాన మంత్రి ముక్తి భారత్ అభియాన్"లో భాగంగా టిబి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ బిస్కెట్, కిట్లును, ఓఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ఎన్ ఎ ఎల్ సి ఓ మరియు సెంట్రల్ వేర్ హోస్ట్ కార్పోరేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారి సహకారాన్ని 2025 సంవత్సరంలో 50 లక్షలు విలువైన 8205 మందికి ఫుడ్, బిస్కెట్ అందించడం జరిగిందని తెలిపారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ కలక్టరు ఆఫీసు నుండి జిల్లా పరిషత్ వరకు జరిగింది. ప్రతి జిల్లా పరిషత్ మీటింగ్ మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అయినటువంటి డా. పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిని అందరం కలిసి అంతమొందించాలని, క్షయ వ్యాధి రోగుల పట్ల ఎటువంటి చూపకూడదని తెలిపారు. అలాగే వ్యాధి నిర్ధారణ అయిన వారికి త్వరితగతిన మందులు ఇవ్వాలనే వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. మాట్లాడుతూ టిబి లక్షణాలు అయినటువంటి దగ్గు, కఫంలో రక్తపు చారలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నయెడల త్వరితగతిన పరీక్షలు చేసుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్లే ప్రత్యక్ష దేవుళ్లని, టిబి వ్యాధి నిర్ధారించే మరియు చికిత్సను అందించడంలో వారు, వారి యొక్క సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. గవర్నమెంట్ చాతి మరియు శ్వాసకోశ వ్యాధుల ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణలో పనిచేస్తున్నటు వంటి ప్రతి సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇకపై మనం అందరం మరింత అంకిత భావంతో పనిచేయాలని తెలిపారు.జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డా. ఆర్. రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరంలో 69,495 మందికి పరీక్షలు నిర్వహించగా 4,957 మందికి వ్యాధి నిర్ధారణ అయిందని, వాటిలో 4809 మందికి సాధారణ టిబిగా నిర్ధారణ అయిందని, 145 మందికి "మొండి క్షయ"గా నిర్ధారణ అయిందని తెలిపారు. సకాలంలో రోగులకు మందులు అందించడం వలన త్వరగా వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి సిబ్బందికి సర్టిఫికెట్లను అందించడం జరిగిందని తెలిపారు. "టిబి ముక్తి భారత్ అభియాన్" లో భాగంగా సుమారుగా 5 లక్షల మందికి పైబడి టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సెయింట్ జోసఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ సెయింట్ స్కూల్ ఆఫ్ హాస్పిటల్ వారికి, వారి విద్యార్థులకు, మిగతా డిపార్ట్మెంట్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హోం మంత్రి అనిత జన్మదిన వేడుకలు



ఒకటి తరువాయి

**పాయకరావుపేట , మార్చి 24 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మంత్రి నివాసం వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, అభిమానుల శుభాకాంక్షలతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. హృదయాన్ని హత్తుకునేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. మంత్రి అనితకు శుభాకాంక్షలు తెలుపేందుకు వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, అధికారులు, ఉద్యోగులు, యువకులు,సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొని, వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధకార్పొరేషన్ల చైర్మన్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక పేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కూటమి నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

# స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డులలో 465 సేవలు

- గ్రామ,వార్డు కార్య దర్శుల అనధికార డిప్యుటేషన్లు రద్దు చేయాలి.
- ఏకీకృత కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదు.
- జిల్లా ఇంచార్జి మంత్రి.డా.బాల వీరాంజనేయ స్వామి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ధ్యేయంగా సంబంధిత అధికారులు పనిచేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ, జి ఎస్ డబ్ల్యు ఎస్ , జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డుల పని తీరుపై ఇన్చార్జి మంత్రి స్వామి జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ,సంబంధిత జిల్లా అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్, స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు డైరెక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ విప్ పివిజిఆర్ నాయుడు, విష్ణు కుమార్ రాజు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏకీకృత కృత కుటుంబ సర్వే, పి4,బంగారు కుటుంబాలు, ఆధార్, ఈ కేవైసీ, కేపిఐ, వాట్సాప్ గవర్నెన్స్ తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామ స్వర్ణ వార్డులు వచ్చిన తరువాత మొదటి సమావేశం విశాఖపట్నం లో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ వార్డు కార్యదర్శుల ద్వారా 465 సేవలను ప్రజలకు అందిస్తున్నా మన్నారు. స్వర్ణ గ్రామ వార్డుల్లో పని చేసేవారు ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాబోయే ఆరు నెలల్లో స్వర్ణ గ్రామ వార్డులకు హద్దులు



నిర్ణయిస్తామన్నారు. గ్రామ వార్డు కార్యదర్శుల అనధికార డిప్యూటేషన్లు రద్దుచేసి తిరిగి వారినీ యధా స్థానాల్లో నియమించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే తప్పులు లేకుండా పూర్తి చేయాలని,తప్పులు జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని, ప్రభుత్వ అధికారులు చేస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కుటుంబ సర్వే, వాట్సాప్ సేవలు, మనమిత్ర ఆధార్ తదితర వాటిపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీడీవోలు జోనల్ అధికారులు, జిల్లా అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేసి ప్రజలకు వీలైనంత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జివిఎస్డబ్ల్యూఎస్ అధికారి ఉషారాణి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ సత్యవేణి, జోనల్ అధికారులు, ఎంపీడీవోలు,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోలుగుంట గ్రంథాలయంలో తనిఖీలు



**మనం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలంలో గ్రంథాలయంలో తనిఖీలు నిర్వహించారు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుర్ర కుమార్ రాజ మంగళవారం రోలుగుంట గ్రంథాలయాన్ని తనిఖీలు నిర్వహిం చారు లైబ్రరీ రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించారు గ్రంథాలయ నిర్వాహకులు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం గ్రామ పంచాయతీ నుంచి రావలసిన గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా వసూలు చేయాలని లైబ్రేరియన్ రాజబాబుకు సూచించారు

# అవంతి లో ఇన్ఫోసిస్ రిక్రూట్మెంట్ టెస్ట్ కు విశేష స్పందన



**తగరపువలస, మార్చి 24 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆద్వర్యములో అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, తగరపువలస కళాశాల నందు ఇన్ఫోసిస్ కంపెనీ వారు డిగ్రీ అర్హత కలిగిన వారికి క్యాంపస్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను ఈనెల 23 మరియు 24 తేదీలలో రెండు రోజులు పాటు నిర్వహించినారు. ఈ టెస్ట్ కు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వివిధ కళాశాల నుండి డిగ్రీ చదివిన విద్యార్థులు సుమారు 2854 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, టెస్ట్ కు 2158 మంది హాజరైనారు. తుది ఫలితాలలో 193 అభ్యర్థులను ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యాసంస్థల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి మురళి కృష్ణ, డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వప్రసాద్, ప్లేస్మెంట్ అధికారులు పర్యవేక్షించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పి ఆర్ సి డిఏ బకాయిలు తక్షణమే చెల్లించాలి



**చోడవరం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** మార్చి 24, చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పి.ఆర్.సి.,డి.ఏ.తదితర ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ అక్కునాయుడు ఉమాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నను 12వ పి.ఆర్.సి అమలు కాలేదని, సకాలంలో డిఏలు చెల్లించకుండా వాయిదా వేయడం రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ వాయిదా వేస్తుండడం అన్యాయమని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయాలని 29% ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ ఏ రామారావుకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి.శాంతిదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు సత్తిబాబు, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, రామచంద్రరావు, అప్పారావు, సీనియర్ నాయకులు వేగి సూర్యప్రకాష్, చంద్రయ్య, ఎస్ జగ్గారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ ముహూర్తం రాట..భక్తులందరికీ ఆహ్వానం



**మార్చి 24 ( మనం న్యూస్ ) :** మండలంలో దారకొండ ఏనుగుభైలు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరగనున్న 65వ వార్షిక ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం శ్రీరామాలయం సామూహిక భవనంలో ఉత్సవ కమిటీ సభ్యులు నడిగొట్ల వరప్రసాద్, దుమంతి ఈశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్థానిక ఉద్యోగస్తులు, వ్యాపారులు, యువత, మహిళలు పాల్గొని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. శ్రీసీతా రాముల కళ్యాణం, స్వామివారి ఊరేగింపు, అన్నసమారాధనను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని తీర్మానించారు. కళ్యాణానికి ముందుగా బుధవారం ముహూర్తపు రాట వేయనున్నట్లు ఉత్సవ కమిటీ వెల్లడించింది. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామంలోని భక్తులందరూ తప్పక హాజరై పాల్గొనాలని ఆహ్వానించారు. అలాగే ఉత్సవాల నిర్వహణలో గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్గురువర్యులు గొర్లె రామయ్య స్వామి, దేవాలయ అర్చకుడు కొర్రా రాము, సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్, గ్రామ పెద్దలు ఎరుపోతు చిట్టిబాబు, పుచ్చకాయల బాబురావు, వ్యాపారులు అనుమాలశెట్టి శ్రీనివాసరావు, కర్రి శ్రీను, మోపాడ నాగేశ్వరరావు, ఏబుల్ మోహన్, సలివీధి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి గ్రస్తునికి పద్మశాలి సంఘం 20 వేలు ఆర్థిక సాయం



**తగరపువలస, మార్చి 24 ( మనం న్యూస్ ) :** గత కొంత కాలంగా తగరపువలస, రాజ వీధి కి చెందిన కొప్పల నాగభూషణ రావు బోన్ క్యాన్సర్ తో బాధ పడుచున్నాడు. ఇతనికి పద్మశాలి సంఘం యువకులు, పద్మశాలి సంఘం ద్వారా రూ.20,000/- (ఇరవై వేల రూపాయల) ఆర్థిక సహాయం పద్మశాలి సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర పద్మశాలి వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ కోసూరు శ్రీను మురళి, వైస్ ప్రెసిడెంట్ కోసూరు రాంబాబు, కొప్పల ప్రసాద్ రావు, కొప్పల కృష్ణ, తేడ్లపు చంటి, కోసూరు వెంకటేష్, గిడుతూరు మురళి, జీన్స్ రామారావు, చింతల సురేష్, కొప్పల పోతురాజు, బొజ్జ రమణ చేతుల మీదుగా మంగళవారం అందచేశారు. మానవత్వం చాటుకున్న దాతలు అందరికీ నాగభూషణం కుటుంబం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేసారు.

# గంజాయి జోలికి వెళ్లి మీ భవిష్యత్తు పాడుచేసుకోవద్దు: : సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్:



**డుంబ్రిగుడ, మార్చి 24 ( మనం న్యూస్ ) :** గంజాయి జోలికి వెళ్లి మీ బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పోతంగి పంచాయతీ లివిటి పుట్టు గ్రామంలో సిఎస్ఒ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్న కుటుంబాలను తనిఖీ చేసి ఆ గ్రామంలో ఉన్న పాత గంజాయి నేరస్తులను తనిఖీ చేశారు. అలాగే గ్రామంలో ఉన్న వాహనాలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ గంజాయి రవాణా, పండించడం వంటి నేరాలు ఎవరు చేయరాదని, అటువంటి నేరాలకు సహకరించవద్దని అన్నారు.

పాత నేరస్తులు మరల గంజాయి నేరాల్లో పాల్గొంటే వారి పైన పిడి యాక్ట్ అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జమ్మి చెరువు వాకర్స్ ఆందోళన



**భీమునిపట్నం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** చుట్టుప్రక్కల అపార్ట్మెంట్ నుండి విడుదల అవుతున్న మురికి నీరు జమ్మి చెరువు పార్క్ గుండా ప్రవహించడం తో జమ్మి చెరువు పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం పార్క్ వద్ద ఆందోళన చేపట్టారు. జమ్మి చెరువు పార్క్ లో మురుగు కాలువ పనులు జరుగుతుండగా ప్రక్కన ఉన్న అపార్ట్మెంట్ లో వాడుక మురుగు నీరు ఇందులో కి అనుమతి ఇవ్వడంతో ఇక్కడ ప్రతీరోజూ వాకింగ్, జాగింగ్ వ్యాయామం చేసేవారికి అసౌకర్యంగా ఉందన్నారు. అధికారులు సమస్యను అరికట్టేందుకు పరిష్కారం చేయకుండా ఇలా మురుగు నీటిని విడుదల చేయడం తో పార్క్ కు వచ్చే వారు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని, తక్షణమే జీవిఎంసీ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ దత్తి ఈశ్వరరావు మాస్టర్, సంకురుభుక్త జోగారావు, ముంజేటి జగన్మోహన్ రావు, నక్కిళ్ళ వెంకటరావు, కనకల వెంకటరావు, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



**గూడెంకొత్తవీధి , మార్చి 24 ( మనం న్యూస్ ) :** మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా విస్తృత స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుమ్మిరేవుల సచివాలయం గుమ్మిరేవుల, పరమ సింగవరం గ్రామాల్లో హ్యాండ్ హెల్డ్ ఛాతీ ఎక్స్రే యంత్రం ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టారు.జిల్లా వైద్యాధికారి జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి కృష్ణమూర్తి నాయక్ ఆదేశాల మేరకు “టి.బి. ముక్త్ భారత్ అభియాన్ 2.0”లో భాగంగా 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దారకొండ పీహెచ్సీ సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా అమలు చేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ, 2030 నాటికి క్షయ రహిత భారత్ సాధన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఊపిరితిత్తులకు సోకే టిబి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ హ్యాండ్ హెల్డ్ ఎక్స్రే యంత్రం ఎంతో ఉపయోగకరమని వివరించారు. ప్రత్యేకంగా గత రెండు సంవత్సరాలుగా టిబి రోగులతో సన్నిహితంగా ఉన్న కుటుంబ సభ్యులు వ్యాధి సోకే ప్రమాదంలో ఉన్న ప్రజలు ఈ పరీక్షలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 128 మందికి ఎక్స్రే సేవలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. కె. బాబ్జీ, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గంట అశోక్ కుమార్, పబ్లిక్ హెల్త్ నర్స్ బత్తుల విక్టోరియా మహారాణి, హెల్త్ సూపర్వైజర్లు యల్. రాజులమ్మ, యమ్. లోవకుమారి, ఎంఎల్హెచ్పీ సిబ్బంది, హెల్త్ సెక్రటరీ జీ. వరహాలమ్మ, ఏఎన్ఎం కె. కృష్ణకుమారి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ అగ్రహారపు వేమ అచ్యుత వెంకటరావు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ సేవలపై ఆకస్మిక తనిఖీ



**ఆనందపురం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం గంభీరం స్వర్ణ గ్రామాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ (ఐఎఫ్ఎస్) ఆకస్మికంగా సందర్శించి, గ్రామంలో అమలవుతున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు. ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వర్ణ గ్రామంలో ఉచితంగా అందిస్తున్న పలు సేవలను ప్రతి ఇంటికి చేరేలా విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వాట్సాప్ గవర్నన్స్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి, సాంకేతిక సేవలను ఎక్కువ మంది వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సిబ్బంది పని తీరు, హాజరు వ్యవస్థపై కూడా సమీక్ష నిర్వహించిన ఆయన, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిగిలిన డేటాను రెండు వారాలలోపు పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. అలాగే, స్వర్ణ గ్రామ సిబ్బంది డిప్యూటేషన్పై వెళ్లాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలియజేసి, నియమావళి పాటించాలని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఉషారాణి, భీమిలి డివిజనల్ అభివృద్ధి అధికారి నిర్మలదేవి, ఎంపీడీవో డాక్టర్ వి. జానకి, మండల స్వర్ణ గ్రామ అధికారి జి.ఏ.వి. శ్రీరామమూర్తి, పంచాయతీ అభివృద్ధి అధికారి పి. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా గ్రామీణాభివృద్ధి - కూలీల సంక్షేమమే ప్రధాన ధ్యేయం




**ఆనందపురం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** గ్రామీణాభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చర్యలు గ్రామాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని ఏపీ రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు అన్నారు. పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో నిర్వహిస్తున్న నీటి నిల్వల కందకము పనులను పరిశీలించిన సందర్భంగా ఆయన కూలీలను ఉద్దేశించి మాట్లాడారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో జరిగిన అవకతవకలను నివారించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో “వికసిత్ భారత్ -- విబిజి రామ్ జి” విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ద్వారా కూలీలకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కూలీల వేతనాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం వల్ల పారదర్శకత పెరిగిందని చెప్పారు.రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, కోట్లాది మంది రైతులకు ఆర్థిక భరోసా అందజేస్తోందని ఆయన వివరించారు. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన కనీస సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రాంత కన్వీనర్ రూపాకుల రవికుమార్, మండల బీజేపీ అధ్యక్షురాలు తమటపు నాగమణి, విబిజి రామ్ జి కో-కన్వీనర్లు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, రామలక్ష్మి, ఉపాధ్యక్షుడు పాలూరి కృష్ణారావు, సారిక ప్రకాష్, మరగడ గౌరీ రెడ్డి, అధికారులు తిరుమల రావు, మురళీకృష్ణ, ఏపీవో గౌరీ, సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు. కూలీలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేశారు.

# మెడికల్ షాప్ వ్యాపారి పై దౌర్జన్యాన్ని నశించాలి

**చోడవరం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల దుకాణ సముదాయంలో ఉన్న ఉ ఉప్పల వెంకటేష్ కు మెడికల్ షాప్ పై ఉప్పల సూరిబాబు మరియు వారి కుమారులు దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు బాధితుడికి న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మీడియాతో సమావేశమైన మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులు అండదండలతో పంచాయితీ, ప్రభుత్వ స్థలాల ఖబ్జాలకు పాల్పడుతూ,... ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల దుకాణ సముదాయలను నిర్మిస్తూ, చట్టాన్ని చేతిలోకి తీసుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్న ఉప్పల సూరిబాబు, ఉప్పల శ్రీనివాసరావు, ఉప్పల లక్ష్మణ మూర్తిల పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ నేతల అండదండలతో ... పంచాయితీ, రెవెన్యూ, దేవాదాయ ధర్మాదాయ, పోలీస్ అధికారులను గుప్పట్లో పెట్టుకొని, అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ మూడు ఫ్లోర్ లు నిర్మాణం చేపట్టి, రెండు ఫ్లోర్లో మెడికల్ షాప్ కు అద్దెకు అద్దెకు



ఇచ్చి, ... 5 సంవత్సరాలు కాలంగా వ్యాపారం చేసుకుంటున్న మందులు షాపు వ్యాపారి పై గత అర్ధరాత్రి దౌర్జన్యంగా షాపు తాళాలు విడగొట్టి షాప్ లో ఉన్న సామాన్లను, విలువైన మందులను రోడ్డుపై పడేసి దౌర్జన్యం చేశారన్నారు. ఎక్కువ అద్దె వసూలు చేసే పద్ధతులు,... సామాన్యుల పైన దౌర్జన్యం చేస్తున్న ... అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు చోడవరంలో సుమారుగా పంచాయతీ, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, షాపుల నిర్మాణం చేపట్టి,... వ్యాపారం సాగిస్తున్న ఉప్పల చంటి మరియు వారి కుమారుల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని మందుల షాపు యజమాని నష్టపరిహారం చెల్లించాలని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో వాళ్ళు చేస్తున్న పాత బస్టాండ్ లో ఉన్న కిరాణా వ్యాపారం ముందు బాధితులతో నిరాహారదీక్ష కార్యక్రమం చేపడతామని,... ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేశారు.

## పెండింగు ఈ-చలానాలను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి



**విజయనగరం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** వాహనాలపై పెండింగులో ఉన్న ఈ-చలానాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. పెండింగు ఈ-చలానాలను వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్. రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వాహనదారులపై పెండింగులో ఉన్న ఈ-చలానాలను చెల్లించే విధంగా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మార్చి 24న ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ పోలీసు స్టేషను పరిధిలో వాహన తనిఖీలు చేపట్టి, ఆయా వాహనాలపై పెండింగులో ఉన్న ఈ-చలానాలను వాహనదారులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, వాహన తనిఖీల్లో వాహనాల రికార్డులను పరిశీలించి, ఆయా వాహనాలపై ఏమైనా పెండింగు ఈ-చలానాలు ఉన్నవి, లేనివి చెక్ చేయాలన్నారు. ఆయా వాహనాలపై ఏమైనా ఈ-చలానాలు పెండింగులో ఉన్నట్లయితే, వాటిని వాహన దారులు సులభంగా తమ ఫోనులో నుండే వాట్స్ యాప్ గవర్నెన్స్ ద్వారా చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై ఈ-చలానాలను విధిస్తున్నప్పటికీ వాహనదారులు వాటిని చెల్లించుటలో నిర్లక్ష్యం వహించడం వలన ఆయా వాహనాలపై ఈ-చలానాలు పెండింగులో ఉండిపోతున్నాయన్నారు. కావున, పోలీసు అధికారులు ఈ తరహా వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగు ఈ-చలానాలను వాహనదారులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టే సమయాల్లో అన్ని పత్రాలు సక్రమంగా వున్నవి, లేనిది చెక్ చేసి పత్రాలు సక్రమంగా లేని వారిపై చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఆదేశించారు.

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### - జిల్లా అధికారులతో అంకార్డ్ సమావేశం : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు ), మార్చి 24 ( మనం న్యూస్ ) :** జిల్లాలో గంజాయి వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంకార్డ్ పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?గ్రామాల్లో అవగాహన సదస్సులు, జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ, మండలంలో ముఖ్యంగా గంజాయి ప్రభావం ఉన్న ప్రాంతాల్లోని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి రహితులను గుర్తించి, వారికి కావలిసిన వైద్య సహకారం, అవగాహన కల్పించి గ్రామాలలో గంజాయి వినియోగంపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలి. గంజాయి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. వైద్య శాఖ గంజాయి బారిన పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన కౌన్సెలింగ్ మరియు వైద్య సహాయం అందించడంలో ఆరోగ్య శాఖ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధికై గంజాయికి బానిసలైన వారిని కేవలం మందలించడం మాత్రమే కాకుండా, వారిలో మార్పు తెచ్చి సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు తగిన ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలి. రైతులకు గంజాయి పంటకు ప్రత్యమ్నయంగా సులభతరమైన దిగుబడినిచ్చే ఉజ్జన వన పంటల వైపు ప్రోత్సహించాలి.దీని కోసం వివిధ ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు ఎక్సైజ్ శాఖలకు సూచించారు. గ్రామలలో, స్కూల్స్ లో గాంజా నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించినప్పుడు గ్రామస్థాయి అధికారులను, ప్రజా ప్రతినిధి కలుపుకొని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అలాగే మండల స్థాయిలో డిగ్రీ జూనియర్ కళాశాలల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినప్పుడు మండల స్థాయి అధికారులు, శాసనసభ్యులు, ఎంపీపీలు,జడ్పీటీసీలు వంటి ప్రజా ప్రతినిధులతో అవగాహన కల్పించినప్పుడు ప్రజలు గాంజా వినియోగము, వాటి పై కుటుంబ సమస్యలు, ఇబ్బందులు ,అనర్ధాలపై తెలియజెప్పాలన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలకు విద్య పై అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారైతే వృత్తి విద్యలో నైపుణ్యం కలిగే విధంగా అవగాహన కల్పించి వారికి అవసరమైన కోర్సులలో చేర్పించాలన్నారు. గ్రామ ప్రజలకు, స్కూల్లో హాస్టల్స్ లో విద్యార్థులకు అవగాహన కల్పించినప్పుడు వారి వద్ద నుండి ప్రజాస్పందన సేకరించాలని అలా సేకరించిన అనంతరం అందుకు సంబంధించిన అధికారులు ఒక నివేదిక రూపొందించుకోవాలని తద్వారా వారికి కావలసిన మౌలిక సదుపాయాల అను రూపొందించి బ్యాంకుల ద్వారా, స్వయం సహాయక సంఘాల గ్రూపుల ద్వారా స్వల్పకాలిక రుణాలను ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి తోడ్పడాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి నిర్మల కు సంబంధించి ప్రజలకు అవగాహన సదస్సులు, చెక్ పోస్ట్ ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకను ఏదో ఒక ప్రాంతంలో రవాణా జరుగుచున్నదని వీటిని నిర్మించాలంటే గ్రామస్థాయిలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నివాసం ఉంటే అలాంటి వారిని గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చి వారు ఎందుకు వచ్చారు అన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి విషయాలను ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ సర్పంచులు గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టి వారిని గమనించా లన్నారు. చదువుకొని ఖాళీగా ఉన్న విద్యార్థులకు వారికి వృత్తి కోర్సులలో నైపుణ్యత కలిగిస్తే వారు ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉంటారని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నందు,డిఎల్పిఓ పి ఎస్ కుమార్, పిడి డ్వామా విద్యసాగర్, పిడి డిఆర్డిఏ వి మురళి, డీఈఓ కృష్ణారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీబి కె పరిమిల, ఎల్ డి ఎం మాతు నాయుడు, వైద్య శాఖ,ఎక్సైజ్, పోలీస్,జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందొద్దు : టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్




**నర్సీపట్నం,మార్చి 24 ( మనం న్యూస్ ) :** ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ కొరత వస్తుందన్న వదంతులతో ప్రజలు భయాందోళనలకు గురికావొద్దని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కోరారు. మంగళవారం నర్సీపట్నంలో స్థానిక తహశీల్దార్, పౌర సరఫరాల శాఖ సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఆయన సమావేశమై క్షేత్రస్థాయిలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యుద్ధం కారణంగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో సరైన అవగాహన లేక అవసరం లేకపోయినా ముందస్తుగా అదనపు సిలిండర్లను బుక్ చేసుకుంటున్నారని, దీనివల్ల అత్యవసరమైన వారికి సప్లైలో ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. కరోనా సమయంలో ఎదురైన పానిక్ పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్యాస్ కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఏజెన్సీల వద్ద టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో డిమాండ్, సప్లై మధ్య ఉన్న వ్యత్యాసంపై కలెక్టర్, జేసీ, ఆర్డీవో తదితర అధికారులతో చర్చించి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి ఈ నివేదికను తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రామారావు, జడ్పిటిసి రమణమ్మ, లాలం శ్రీరంగస్వామి, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా.. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట!





సిఐ యం.కన్నపరాజు


ఎస్సై జి.అప్పలరాజు

**- డ్రోన్ కెమెరాలతో పోలీసుల తనిఖీలు.. జేసీబీలతో ఇసుక దారులు ధ్వంస**

**- పేకాట కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఎటపాక,, మార్చి 24 ( మనం న్యూస్ ) :** మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించబోమని పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయి. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో ముమ్మర తనిఖీలు నిర్వహించగా, అక్రమ ఇసుక రవాణా నిరోధానికి కీలక చర్యలు చేపట్టారు. డ్రోన్ నిఘాలో సరిహద్దు గ్రామాలుకన్నాయిగూడెం, పురుషోత్తపట్నం, తునికిచెరువు, గుండాల, చోడవరం, చెన్నంపేట, చింతలగూడెం గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కోడిపందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఆయా గ్రామాల్లో డ్రోన్ కెమెరాలను గాల్లోకి పంపి గాలింపు చర్యలు చేపట్టారు. పొలాలు, చెట్ల పొదల చాటున గుట్టుచప్పుడు కాకుండా సాగే అక్రమ కార్యకలాపాలను గుర్తించే ప్రయత్నం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం. కన్నప రాజు, ఎస్సై జి. అప్పలరాజు హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు మరోవైపు మండలంలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. అధికారులు పలు ఇసుక ర్యాంపులను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అక్రమ రవాణాకు ఉపయోగించే దారులను శాశ్వతంగా మూసివేయాలని నిర్ణయించి, జేసీబీల సహాయంతో ప్రధాన మార్గాల్లో పెద్ద గుంతలు తవ్వించారు. వాహనాలు వెళ్లకుండా దారులను ధ్వంసం చేయడంతో అక్రమ ఇసుక తరలింపుకు చెక్ పెట్టారు. "ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించినా, గ్రామాల్లో జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా ఉపేక్షించము ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలి" అని ఎటపాక పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

## బెన్నవరంలో ఇంటింటికీ రక్షిత జలం

**చింతపల్లి , మార్చి 24 ( మనం న్యూస్ ) :** గ్రామాల్లోని ప్రతి గడపకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో బెన్న వరం పంచాయతీ లో కీలక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' పథకం నిధులతో నిర్మించనున్న 20 వేల లీటర్ల సామర్థ్యం గల భారీ తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులకు సర్పంచ్ బచ్చుల సన్యాసమ్మ సోమ వారం ఘనంగా శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, గ్రామపెద్దలతో కలిసి ఆమె భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఈ భారీ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన అత్యవసరం : జంగం జోషి




**ఆనందపురం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందపురం మండలం వేములవలసలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిహెచ్సీ సి. హెచ్.ఓ జి. శ్రీనివాస్, ల్యాబ్ ఇన్‌చార్జ్ ఈశ్వరరావు, హెచ్‌వి బి. పార్వతమ్మ మాట్లాడుతూ 1882 మార్చి 24న శాస్త్రవేత్త రాబర్ట్ కోచ్ టీబీకి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ బ్యాక్టీరియాను కనుగొన్నారని తెలిపారు. అప్పటి నుంచి ఈ రోజును ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 20 రోజులకు పైగా దగ్గు తగ్గకపోవడం, శరీరంలో గడ్డలు (లింపలు) కనిపించడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. టీబీ వ్యాధికి అవసరమైన మందులు ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ, "నో టీబీ" లక్ష్యంతో 2030 నాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు తమ బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకు సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ వైద్యుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు పోతురెడ్డి సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, పచ్చిపులుసు కనకారావు, ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, గొట్టుముక్కల రఘు, ప్రచార కార్యదర్శి వినోద్ కుమార్, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, నాయుడు, భాస్కర్, మహిళా ప్రతినిధి కాంచన దేవి తదితరులు పాల్గొన్నారు.

## గొట్టా బ్యారేజ్‌పై రైతుల ఆగ్రహ విస్ఫోటనం..నీటి వృథాపై భారీ ధర్నా ట్రాఫిక్ స్తంభనం



**హిరమండలం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లాలోని హిరమండలం మండలం గొట్టా బ్యారేజ్ వద్ద రైతుల ఆగ్రహం ఉధృతరూపం దాల్చింది. బ్యారేజ్ మరమ్మత్తుల పేరుతో అధికారులు నిల్వ ఉన్న నీటిని దిగువకు వదులుతున్నారని ఆరోపిస్తూ, ఆ నీటిని తమ పంటల కోసం వినియోగించాలని డిమాండ్ చేస్తూ రైతులు భారీ స్థాయిలో ధర్నాకు దిగారు. "మాకు అవసరమైన నీటిని వృథాగా వదులుతున్నారు" అంటూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వంశధార ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి, పంటలను కాపాడాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వంశధార ఎడమ కాలువ పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 1000 మంది రైతులు పాల్గొని బ్యారేజ్‌పై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ఆందోళనతో గొట్టా బ్యారేజ్ వద్ద రహదారిపై వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అనంతరం వంశధార అధికారులు రైతులతో చర్చలు జరిపి, సమస్యపై త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ, వారి అసంతృప్తి మాత్రం ఇంకా తగ్గలేదు. అవసరమైన నీరు అందించకపోతే మళ్లీ మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరించారు.

## డుంబ్రిగుడలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**డుంబ్రిగుడ, మార్చి 24 ( మనం న్యూస్ ) :** ప్రపంచ క్షయ వ్యాధి దినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన డుంబ్రిగుడ లోని మంగళవారం ఇక్కడి వైద్యాధికారులు పాంగి రాంబాబు, అంబికా రమణిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహా సూచనలను నినాదాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ రెండు వారాలు పైబడి దగ్గుతోపాటు జ్వరం వస్తున్నట్లయితే వైద్యులను సంప్రదించి కళ్లే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వ్యాధి పరీక్షలకు నిర్వహణలో క్షయ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయినట్లయితే ఆసుపత్రి సిబ్బంది నుంచి మందులను ఉచితంగా పొందాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి



**రాజవొమ్మంగి , మార్చి 24 ( మనం న్యూస్ ) ::** ఇటీవలకాలంలో అనారోగ్యం పాలై చికిత్స పొందుతున్న పలువురు సీనియర్ కార్యకర్తలను రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పరామర్శించారు. రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామంలో ఆమె పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల అనారోగ్యం పాలైన సీనియర్ కార్యకర్త పోతల వెంకటరావు అనే చిట్టిబాబు, ఏఎంసి డైరెక్టర్ కేశిరెడ్డి శివ చిన్న కుమారుడైన పార్థీవ్ మరియు అచ్చర్ల అప్పల నాయుడు భార్య నాగ యమ్మ లను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. త్వరగా కోలుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేను ఉన్నా ను అని భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, డైరెక్టర్లు కేశిరెడ్డి శివ, గట్టి మాణిక్యం, రాజవొమ్మంగి సొసైటీ సభ్యులు మద్దేసి గంగరాజు, నూరిశెట్టి సురేష్, వజ్రపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ ఆధ్వర్యంలో నిరహార దీక్ష




**అరకులోయ, మార్చి 24 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా అరకులోయ మండల కేంద్రం తాశీల్దార్ కార్యాలయం సమీపం ప్రధాన రహదారి అనుకొని ఆవరణములో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రణ భేరి 3.0 అరకు నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిరాహార దీక్ష నిర్వహించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీలిచ్చిన అమలు జరగలేదని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిషన్ నియమించాలని ఐ ఆర్ ప్రకటించాలి. పాత డీఏ బకాయిలు చెల్లించాలని. ఆర్థిక బకాయిలు అన్నిటిని వెంటనే చెల్లించాలి. ఓ పి ఎస్ విధానాన్ని అమలు పరచాలి. కేజీబీవీ ఏంటి ఎస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అరకు మండల తాశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి చిట్టి బాబు జిల్లా అధ్యక్షుడు. కె రాంబాబు మండల అధ్యక్షులు,ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## తలనీలాల టెండర్ దక్కించుకున్న దురై ఎంటర్‌ప్రైజెస్

**సింహాచలం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించే తలనీలాలను ప్రోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన షీల్డ్ టెండర్ ప్రక్రియ మంగళవారం విజయవం తంగా ముగిసింది. ఈ టెండర్ ప్రక్రియ లో తమిళనాడుకు చెందిన 'దురై ఎంటర్‌ప్రైజెస్' సంస్థ అత్యధిక ధరకు టెండర్ కోడ్ చేసుకొని భక్తులు సమర్పించే తలనీలాలను ప్రోగు చేసుకునే హక్కులను దక్కించుకుంది. ?దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆదేశాల మేరకు, కొండపైన క్యూ కాంప్లెక్స్ భవనంలో ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. దురై ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధి రాఘువేంద్ర నగర్ (కారైకుడి) రూ. 15,55,50,000/- (పదిహేను కోట్ల యాభై ఐదు లక్షల యాభై వేల రూపాయలు) కు టెండర్ ఖరారు చేసుకున్నారు.?ఒప్పందం రెండు సంవత్సరాల పాటు, అనగా 01-04-2026 నుండి 31-03-2028 వరకు అమలులో ఉ ంటుంది.పైన పేర్కొన్న టెండర్ మొత్తం కేవలం మొదటి సంవత్సరానికి మాత్రమే వర్తిస్తుంది. ఒప్పంద నిబంధనల ప్రకారం, రెండవ సంవత్సరానికి (2027-28) ఈ మొత్తంపై 10% అదనపు పెంపు ఉంటుంది. సదరు సంస్థ ఇండియన్ బ్యాంక్ (కారైకుడి శాఖ) ద్వారా రూ. 25,00,000/- ధరావత్తు మొత్తాన్ని ఇప్పటికే చెల్లిం చింది.ఈ వేలం ప్రక్రియ దేవస్థానం డిప్యూటీ ఈఓ సింగం రాధ, ఎండో మెంట్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్, ఏఈఓలు రమణమూర్తి, జగ్గారావు, పర్యవేక్షణ అధికారులు సత్యవాణి, జి.వి.ఎస్.కె. ప్రసాద్ ల ప్రత్యక్ష పర్య వేక్షణలో నిబం ధనలకు అను గుణం గా జరి గింది. గత వేలం పాటలతో పోలిస్తే ఈసారి దేవస్థా నా నికి గణనీయమైన ఆదాయం లభించిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

## టిబి నివారణలో సేవలందించిన ఆరోగ్య సిబ్బందికి సత్కారం



**గూడెంకొత్తవీధి , మార్చి 24 ( మనం న్యూస్ ) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నియంత్రణలో విశేష సేవలు అందించిన ఆరోగ్య శాఖ సిబ్బందిని ఘనంగా సత్కరిం చారు. పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉత్తమ సేవలు అందించినందుకు గాను జికేవీధి మండలానికి చెందిన పలువురు ఆరోగ్య సిబ్బందిని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వంజరి శివ, గూడెంకొత్తవీధి పీహెచ్‌సీలో ఫార్మసీ ఆఫీసర్ అరుణ,హెల్త్ అసిస్టెంట్ మడపల సత్యనారాయణ, ఏఎన్ఎం దుచ్చరి దేవి,ఆశా కార్యకర్త జ్యోతి ల సేవలను ఉ న్నతాధికారులు ప్రశంసించారు. 2026 మార్చి 24న పాడేరు ఐటిడిఏలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ముందుండి పనిచేసిన ఈ సిబ్బందికి లభించిన ఈ గుర్తింపు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# జన గణన బాధ్యతాయుతంగా నిర్వహించండి

**- జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి**




**విశాఖపట్నం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** జన గణన బాధ్యతాయుతంగా ఫీల్డ్ ట్రైనర్స్ నిర్వహించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదేశించారు. సోమవారం ఆయన మద్దిలపాలెంలోని డాక్టర్ వి ఎస్ కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్లో సెన్సస్ - 2027లో భాగంగా ఈనెల మార్చి 23 నుండి 25 వరకు నిర్వహించే ఫీల్డ్ ట్రైనర్స్ కు శిక్షణా తరగతులను జిల్లా రెవెన్యూ అధికారి శేష శైలజ, సెన్సెస్ జాయింట్ డైరెక్టర్ దయాసాగర్, ప్రిన్సిపాల్ విజయబాబు, డిప్యూటీ ప్రాజెక్ట్ అధికారి, మాస్టర్ ట్రైనర్ జి. నాగార్జున రావు ఇతర ట్రైనింగ్ అధికారులు తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ జన గణన మొదటసారి గా డిజిటల్ పద్ధతిలో జరుగుతున్నందున ఫీల్డ్ ట్రైనర్స్ బాధ్యతాయుతంగా ఎటువంటి తప్పులు జరగకుండా నిర్వహించాలని ఆదేశించారు. జన గణన 2027 రెండు దశలలోజరుగుతుందని,మొదట దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మే 1, 2026 నుండి మే 30, 2026 వరకు జరుగుతుందని, రెండవ దశ ఫిబ్రవరి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు జరుగుతుందని తెలిపారు. 16 సంవత్సరాల తర్వాత జనగణన జరుగుతున్నందున ఈ మహోన్నత కార్యక్రమంలో అందరూ భాగస్వాములైహా అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జన గణన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అందరూ ఇది చట్టబద్ధ విధి నిర్వహణ కావడం వలన ఎటువంటి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించరాదని నిర్దేశించారు. జనగణన అనేది భారత దేశ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఉ న్నందున ప్రతి డేటాను పారదర్శంగా కచ్చితంగా సేకరించాలని ఆదేశించారు.

# మండల ఆర్టి కల్చర్ ఆపిసర్ వాలాబు పంచాయతీ లో విస్తృత పర్యాటన

**దేవరాపల్లి , మార్చి 24 ( మనం న్యూస్ ) :** టిదోమ ఆకాల వర్షాలు వల్ల జీడీ తోటలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని వెంటనే పరిహారం చెల్లించాలని గిరిజన రైతులు సోమవారం వాలాబు పంచాయతీ లో మెడకు ఉరితాళ్ళుతో ఉరి శరన్యమని పెద్ద ఎత్తున ఆందోళన చేసారు దీంతో మండల ఆర్టికల్చర్ ఆఫీసర్ కిర్మయి గర్సింగి ఆర్టికల్చర్ సచివాలయం ఉద్యోగి శరత్ కుమార్ కలిసి జీడీ తోటలు పరిశీలించారు ఈసంవత్సరం టి దొమ వల్ల వర్షాలు వల్ల జీడికి నష్టం వచ్చిందని దీనిపై గిరిజనులు నష్టపరిహారం విషయమై జిల్లా అధికారులకు నివేదిక త్వరలోనే గిరిజనులను ఏదోరూపంలో ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు



వీరి వెంట సిపిఎం మండల కార్యదర్శి బి.టి. దొర తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బాధిత గిరిజన జీడి రైతులు బలిజ నాగేశ్వరరావు కథల రాము కూడా దేముడు సోమల కృష్ణ దుప్పి సోమయ్య పంది రాజు చెరుకు లక్ష్మణ తదితరులు పల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష : ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడితే.. అధికమొత్తంలో జరిమానా లేదా జైలు శిక్ష తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిం చారు. పాలకొండ పట్టణ పోలీసులకు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 16మందిని మంగళ వారం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, పాలకొండ వారి వద్ద హాజరుపర్చగా, జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ సిహెచ్.హరి ప్రియ, మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడ్డ 16 మంది వాహనదారులుకు, నలుగురికి 10వేలు, 05గురుకు 05వేలు, 05గురుకు 2,400 రూపాయలు చొప్పున మొత్తంగా 77 వేల రూపాయలు, మిగిలిన ఇద్దరిలో ఒకరికి 10రోజులు, ఇంకొకరికి 04 రోజులు చొప్పున జైలు శిక్ష విధించారు.అదేవిధంగా పాలకొండ లే-అవుట్లు, గ్రామశివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి పట్టుబడ్డ 04 మంది కి, జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ హరిప్రియ ఒక్కొక్కరికి రూ.300 జరిమానా చొప్పున మొత్తంగా 1200 రూ. జరిమానా విధించారని పాలకొండ పట్టణ ఎస్సై వెంకన్న తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతు న్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలను నియంత్రిం చేందుకు ప్రతీరోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నామ న్నామన్నారు.

# నాడు మాట ఇచ్చాడు...నేడు చేసి చూపించాడు

**- ఆర్డీటీ సేవల పునరుద్ధరణకు మంత్రి నారా లోకేష్ చొరవ**

**- నారా లోకేష్ వినతితో ఎఫ్ఆర్సీఏ లైసెన్స్‌ను పునరుద్ధరించిన కేంద్రం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు**




**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిది ) మార్చి 24** వెనకబడిన అనంతపురం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నిలిపే విధంగా 1969 నుంచి కృషి చేస్తున్న ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సంస్థకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. విదేశాల నుండి నిధులు సేకరించేందుకు అవసరమైన ఎఫ్ఆర్సీఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించేలా చొరవ తీసుకున్నారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కలిసి ఆర్డీటీ సేవలను, సంస్థ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. నేడు ఎఫ్ఆర్సీఏ లైసెన్స్ పునరుద్ధరించేలా చొరవ తీసుకొని ఆర్డీటీ సంస్థకు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారు. అనంతపురం జిల్లాకు వరప్రదాయిలా సేవలందిస్తున్న సంస్థకు పునరుజ్జీవం పోశారు. గత వైసీపీ హయాంలో ఆర్డీటీ సంస్థను జగన్ రెడ్డి అనేక ఇబ్బందులకు గురి చేశారు. జూన్ 15, 2021 లో ఆర్డీటీ సంస్థకు చెందిన భూములపై నోటీసులు జారీ చేసి సంస్థ ప్రతినిధులను జగన్ సర్కార్ ఇబ్బందులకు గురిచేసింది. జులై 2021 ఈ నోటీసులపై ఆర్డీటీ హైకోర్టును ఆశ్రయించింది. స్టే తెచ్చుకుంది. మే 2022 అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి వద్ద ఆర్డీటీ ఆధ్వర్యంలో ఉన్న భూములపై స్థానిక వైసీపీ నాయకులు కన్నేశారు. సంస్థ ప్రతినిధులు నిరసనలు తెలియజేయడంతో వెనక్కి తగ్గారు. నేడు అనంతపురం జిల్లాకు నిస్వార్థంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి పునరుత్తేజం కల్పించిన మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని.ప్రజల కోసమే పనిచేస్తుందనేందుకు ఇదే నిదర్శనం అన్నారు.

## చెట్టు పై నుంచి జారిపోయిన యువకుడు మృతి





**రోలుగుంట , మార్చి 24 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలంలో కొమరోలు గ్రామంలో విషాదం నెలకొంది మూడు రోజులు క్రితం కొబ్బరి చెట్ ఎక్కిన నక్క శ్యామ్ 20 ప్రమాదవస్తు జారిపోయాడు దీంతో కొమరవోలు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది గాయాలు పోలైన నక్క శ్యామ్ ను విశాఖ కేజీహెచ్కు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# స్వాతంత్ర సమర జ్యోతి, మాడుగుల మాణిక్యం అమరయ్య శ్రేష్టి

## నేడు 129వ జయంతి

**మాడుగుల, మార్చి 24 ( మనం న్యూస్ ) :** భారత స్వతంత్ర సంగ్రామ చరిత్రలో వెలుగులోకి రాని ఆణిముత్యాలు ఎందరో ఉన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు సాగిన పోరాటంలో మాతృభూమి సంకెళ్లు తెంచేందుకు తమ జీవితాలను ధారపోసిన మహానుభావులలో మాడుగుల ప్రాంతానికి చెందిన పుట్టా అమరయ్య శెట్టి ఒకరు. మార్చి 25న ఆయన 129వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం అభినందనీయం.గాంధీజీ పిలుపుతో చదువుకు స్వస్తి.. పోరాటమే ఊపిరిగా 1921లో విశాఖలోని మిస్సెస్ ఏవీయన్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే మహాత్మా గాంధీ ఇచ్చిన “బానిస చదువులు వద్దు.. స్వరాజ్య పోరాటంలో చేరండి” అన్న పిలుపు అమరయ్య శెట్టి ని కదిలించింది. ఆంగ్ల విద్యను త్యజించి, మాడుగుల చేరుకుని ఉద్యమానికి ప్రాణం పోశారు. బుచ్చి రామ సుందర్ రావు వంటి నేతల స్ఫూర్తితో విశాఖ జిల్లాలో ఉ ప్పు సత్యాగ్రహాన్ని మొదటగా చేపట్టిన ఘనత వీరిదే. జైలు జీవితం – జాతీయ నాయకులతో అనుబంధం స్వదేశీ ఉద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ వంటి కార్యక్రమాలతో ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించినందుకు వీరిని అరెస్టు చేసి బరంపురం, రాయవేలూరు జైళ్లకు పంపారు. రెండేళ్ల జైలు జీవితంలో బెజవాడ గోపాల్ రెడ్డి, కాశీనాథుని నాగేశ్వరరావు వంటి దిగ్గజాలతో వీరికి పరిచయం ఏర్పడింది. అక్కడ హిందీ భాషను నేర్చుకుని, తిరిగి వచ్చాక మాడుగులలో ‘హిందీ ప్రేమ మండలి’ని స్థాపించి భాషాభివృద్ధికి కృషి చేశారు. మాడుగుల లో గాంధీజీ ప్రతినిధిగా వి.వి.గిరి రాక అమరయ్య శెట్టి జైలులో ఉన్న సమయంలో మాడుగుల ఉద్యమం నీరుగారి





పోకూడదని భావించిన గాంధీజీ, భారతదేశ నాలుగవ రాష్ట్రపతి వి.వి. గిరి ని మాడుగుల పంపారు. ఆరు నెలల పాటు అమరయ్య శెట్టి నివాసంలోనే ఉండి వి.వి. గిరి ఉద్యమాన్ని నడిపించారంటే, ఆ కుటుంబానికి స్వాతంత్ర పోరాటంపై ఉన్న అంకితభావం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.నిస్వార్థ సేవ – సామాజిక సంస్కరణలుకేవలం స్వాతంత్ర పోరాటమే కాకుండా, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం:హరిజన సంక్షేమం: నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం సొంతంగా వసతి గృహాన్ని నడిపారు.సాగు చేసుకుంటున్న రైతులకు వందలాది ఎకరాల భూములను వదిలివేసిన ధీశాలి.మాడుగులలో హైస్కూల్, పోస్ట్ ఆఫీస్ ఏర్పాటులో వీరి కృషి మరువలేనిది.ప్రభుత్వ గుర్తింపు అవసరం దేశం కోసం సర్వస్వం అర్పించిన అమరయ్య శ్రేష్టి వంటి సమరయోధులకు తగిన గుర్తింపు లభించలేదన్నది స్థానికుల మరియు వారి వారసుల ఆవేదన. 79 వసంతాల స్వతంత్ర భారతంలో, ‘ఆజాదీ కా అమృత్ మహోత్సవ్’ జరుపుకుంటున్న తరుణంలోనైనా ప్రభుత్వం స్పందించి:అమరయ్య శెట్టి విగ్రహాన్ని మాడుగులలో ఏర్పాటు చేయాలి.వీరి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి.స్థానిక స్వాతంత్ర సమరయోధుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి భావితరాలకు స్ఫూర్తినివ్వాలి.దేశభక్తి, నిస్వార్థ సేవలకు నిలువుటద్దం శ్రీ పుట్టా అమరయ్య శ్రేష్టి. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఇచ్చే నిజమైన నివాళి.

## 26న రోడ్డు మార్జిన్ ల రోజువారీ ఆశీలు వసూలు కు బహిరంగ వేలం



**భీమునిపట్నం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నం జోన్లో గల రోడ్డు మార్టిన్ లలోను, మార్కెట్ లలో రోజువారీ ఆశీలు వసూలు కు ఈ నెల 26 వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జోనల్ కమిషనర్ ఎం.విజయ కుమార్ ఒక ప్రకటనలో తెలియచేసారు. 1-4-2026 నుండి 31-3-2027 కాలానికి గాను జీవిఎంసీ 3 వార్డు కు సంబంధించి రోడ్డు మార్జిన్ లు, లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్, కలిగొట్ల సూర్యనారాయణ మార్కెట్ అదేవిధంగా జీవిఎంసీ 1, 2 వార్డులకు సంబందించిన తగరపువలస, చిట్టివలస రోడ్డు మార్జిన్ లందు రోజువారీ ఆశీలు వసూలుకు నిర్దేశించిన దరావత్తు సొమ్ముతో బహిరంగ వేలం లో పాల్గొనవలసినదిగా జెడ్ సి తెలియచేసారు. మరిన్ని వివరాలకు జోనల్ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు ఈ నెల 31 లోగా ఆస్తి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఆస్తి పన్ను బకాయిలుపై విధించిన వడ్డీ పై 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియచేసారు. చెల్లించని బకాయిదారులపై నిబంధనల ప్రకారం చర్యలు చేపడతామని తెలియచేసారు.

## 13 నూతన అంబులెన్సుల కొనుగోలుకు దరఖాస్తులు ఆహ్వానం

- జాయింట్ కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ తిరుమాని శ్రీ పూజ



**పాడేరు , మార్చి 24 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల  ద్వారా రోగులకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకొని జాయింట్ కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం కొరకు నీతి ఆయోగ్ నిధుల ద్వారా సుమారు 1.50 కోట్ల రూపాయలు కేటాయించి 13 నూతన అంబులెన్సులను కొనుగోలు చేయనున్నారని తెలిపారు. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకమైన పద్ధతిలో ఈ టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని. అర్హత కలిగిన ఏజెన్సీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల సంస్థలు లేదా సరఫరాదారులు టెండర్ నిబంధనలు మరియు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్: అల్లూరి సీతారామరాజు. ఏపీ. జి ఓ వి. ఐ ఎన్(ఆంగ్లంలో) సందర్శించి పూర్తి నోటిఫికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రభుత్వ ఎన్.ఐ.సి పోర్టల్‌లో టెండర్ షెడ్యూల్ మరియు సాంకేతిక వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని తెలుపుతూ ఇతర సందేహాల కోసం పాడేరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు.

## సింహాచల క్షేత్రంలో సినీ నటులు శర్వానంద్, మాళవిక సందడి



**సింహాచలం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** ప్రముఖ సినీ నటులు శర్వానంద్, హీరోయిన్ మాళవిక మంగళవారం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనర సింహ స్వామి వారిని దర్శించు కున్నారు. తమ రాబోయే చిత్ర విజయాలను కాంక్షిస్తూ వారు ఈ క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న సినీ బృందానికి ఆలయ డి.ఇ.ఓ సింగం రాధ మరియు పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. హీరో శర్వానంద్, మాళవిక ముందుగా ఆలయ ప్రాంగణంలోని అత్యంత పవిత్రమైన 'కప్పస్తంభాన్ని' ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద మంత్రోచ్ఛారణలతో 'వేద ఆశీర్వచనం' అందజేశారు. పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.?ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ. సింహాద్రి అప్పన్నను దర్శించుకోవడం ఎప్పుడూ ఒక దివ్యమైన అనుభూతిని ఇస్తుందని, స్వామివారి కృప అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# మ్యాక్స్ ఫ్యాషన్ ఆధ్వర్యంలో ఘనంగా లాక్మే ఫ్యాషన్ వీక్




**విశాఖపట్నం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** రెండు దశాబ్దాలు, లక్షలాది వార్డ్ రోబ్‌లు, లెక్కలేనన్ని స్టైల్ ని తీసుకువచ్చిన మ్యాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు కేవలం తన వార్షికోత్సవాన్ని జరుపుకోవడమే కాకుండా, భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్‌వేలలో ఒకదానిపై ఒక పూర్తిస్థాయి ఫ్యాషన్ పార్టీని నిర్వహించింది. మ్యాక్స్ స్టైల్ లో లాక్మే ఫ్యాషన్ వీక్ ను ఘనంగా నిర్వహించింది.  35 విభిన్న రూపాల్లో ఒక సంప్రదాయ ఫ్యాషన్ షో ఆవిష్కృతమైందని అన్నారు. ఇది ఒక ఫ్యాషన్ షో కన్నా, యువ భారతదేశం వాస్తవానికి ఎలా దుస్తులు ధరిస్తుందో, స్టైల్ ని ఎలా పొందుతుందో తెలిపే ఒక అద్భుతమైన వేడుక అని మ్యాక్స్ ఫ్యాషన్ ప్రతినిధి సుమిత్ చందన చెప్పారు.  ఎలాంటి సంకోచం లేకుండా తనదైన శైలిలో. మూడు పేర్లు వేదికపై  ప్రకటించబడ్డాయని, సిద్ధాంత్ చతుర్వేది, అలయా ఎఫ్ మరియు కల్కి కేక్లా తో ఫ్యాషన్ వీక్ ఆకట్టుకుందన్నారు.  ఈసారి ప్రదర్శన సమకాలీన రోజువారీ శైలి పట్ల మాక్స్ యొక్క విధానాన్ని ప్రతిబింబించిందని, అది కూడా చాలా అప్రయత్నంగా, ఆత్మవిశ్వాసంతో మరియు ధరించడానికి సులభంగా ఉండేలా ఉన్నాయన్నారు. అన్ సీరియస్ ఎవ్రీథింగ్". ఇది ఫ్యాషన్ పట్ల ఉల్లాసభరితమైన, నిశ్చింత వైఖరిని మేళవించే ఒక అద్భుతమైన భావన. ఈ కలెక్షన్ అర్బన్, స్పోర్ట్స్ కోర్ మరియు కోర్ క్యాజువల్ అనే మూడు కీలక శైలుల ద్వారా ఆవిష్కరించబడిందని, ఇది ఆధునిక దుస్తుల పట్ల అప్రయత్నమైన మరియు భావవ్యక్తీకరణతో కూడిన విధానాన్ని ప్రతిబింబిస్తుంది.  అర్బన్, మహిళల కోసం సిట్రస్ ప్రింట్లు, క్రోచెట్ టెక్స్చర్లు మరియు రిలాక్స్‌డ్ కో-ఆర్డ్స్‌తో పాటు, పురుషుల కోసం లెమన్ ప్రింట్లు, వింటేజ్ ఫ్లోరల్స్ మరియు సులభమైన సమ్మర్ సిల్హౌట్‌లతో ఆహ్లాదకరమైన వేసవి మూడ్‌ను ఆవిష్కరించింది.  స్పోర్ట్స్ కోర్, మహిళల కోసం క్రాప్డ్ ఫిట్స్, ట్యూబ్ టాప్స్ మరియు ఓవర్‌సైజ్డ్ టీ-షర్టుల ద్వారా ఉత్సాహభరితమైన అథ్లెజర్ శైలిని పరిచయం చేయగా, పురుషుల దుస్తులలో పోలోలు, టీ షర్టులు మరియు షార్ట్‌లపై బాస్కెట్‌బాల్-ప్రేరేపిత గ్రాఫిక్స్‌ను ప్రదర్శించారన్నారు.  ఆ తర్వాత ఈ ప్రదర్శన కోర్ క్యాజువల్ విభాగానికి మారింది. ఇక్కడ తేలికైన కాటన్ సిల్హౌట్‌లు, ప్రశాంతమైన నీలి రంగులు, స్వచ్ఛమైన తెలుపు రంగులు మరియు రిలాక్స్‌డ్ టైలరింగ్, అధునాతనమైన రోజువారీ డ్రెస్సింగ్‌ను హైలైట్ చేశాయి. ఈ ప్రదర్శన ఇండో వెస్ట్రన్ ఫ్యూజన్ మూమెంట్‌తో ముగిసిందని చెప్పారు.





**విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ వీచీ హరేందిర ప్రసాద్, సీపీ శంఖ బ్రత బాగ్చి : మార్చి 24 ( మనం న్యూస్ )**

## గత పొరపాట్లకు తావివ్వొద్దు

**ఒకటి తరువాయి**

**విశాఖపట్నం , మార్చి 24 ( మనం న్యూస్ ):** సింహాచలేశుని చందనోత్సవంలో ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. చందనోత్సవంపై మంగళవారం కలెక్టరేట్ లో జరిగిన సమీక్షలో ఆయన జూమ్ ద్వారా పాల్గొన్నారు. గత ఏడాది చందనోత్సవం ముందు రోజు రాత్రి 11 గంటలకు గానీ రూ. 1,500, రూ. 1,000 టికెట్ల జారీ చేయలేదని, అలాంటి ఘటనలు పునరావృతం కానివ్వద్దని పేర్కొన్నారు. జారీ చేసే టికెట్లు కనీసం 3 రోజుల ముందు ఇవ్వగలిగితే దానికి తగ్గట్టు భక్తులు ప్రణాళికను రూపొందించుకుంటారని చెప్పారు. టికెట్ల జారీలో గందరగోళం కారణంగా డూప్లికేట్ ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. ఎక్కువ రేటు టికెట్ల కొనుగోలు చేసిన వారికి క్యూ లైన్లలో ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎన్ని టికెట్ల ప్రింట్ చేశారు.. ఎన్ని పంపిణీ చేశారు.. అనే లెక్క ఖచ్చితంగా ఉండాలని, గత ఏడాది టికెట్ల వ్యత్యాసం ఇంకా తేలలేదన్నారు. తెల్లవారుజామున తొలి దర్శనం గంట ముందు జరిగేట్టు చూస్తే భక్తులకు గంట అదనంగా స్వామి వారి నిజరూప దర్శన అవకాశం కల్పించవచ్చని వివరించారు. చందనం గట్టిగా ఉంటే తొలి దర్శనం ఆలస్యమవుతుందని అర్చకులు తెలిపారు. ఉదయం అంతరాలయ దర్శనం ఒక గంటకు పరిమితం చేయాలని.. అవసరమైతే సాయంత్రం అరగంట పునరుద్ధరించ వచ్చున్నారు. పూర్తి స్థాయి ఈఓ ఉన్నందున ఈసారి చందనోత్సవం సమర్థంగా నిర్వహించాలని చెప్పారు.

# తప్పు చేసింది ఇరువురు అయితే ఒకరిపై చర్యలా !?

- అధికారుల విచారణలో వెల్లడైన వాస్తవాలు!?
- ఇరువురిని బాధ్యులు చేసిన అధికారులు!?
- ఒకరిపైనే చర్యలు.

ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు!?

- లబోదిబో మంటున్న గిరిజన బాధితుడు!?

**అనకాపల్లి / చీడికాడ , మార్చి 24 ( మనం న్యూస్ ) :** ఇరువురు తప్పు చేసినట్లు తేల్చిన అధికారులు ఒకరిపైనే చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటనకు సంబంధించి బాధితుడు లిఖితపూర్వకంగా విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోణం పంచాయతీ శివారు గుడివాడ గ్రామానికి చెందిన గాలి దేముడు విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడికాడ వెలుగు కార్యాలయం ద్వారా మండలంలోని కోనాం క్లస్టర్ గుడివాడ వివో గా పనిచేస్తున్న కాలంలో వాకపల్లి సంకులమ్మ ఎస్ హెచ్ జి లో స్త్రీనిధి రుణం మంజూరు కాగా ఆ నిధులను సిసి ఆదేశాల మేరకు విత్ డ్రా చేసి సీసీ కి అందజేయడం జరిగిందన్నారు. దీంతో అవినీతికి పాల్పడినట్లు అధికారులు తనను ఉద్యోగం నుండి తొలగించారన్నారు. అప్పటిలో సీసీ గా ఉన్న హనుమంతు ఆదేశించడంతో తాను నిధులు డ్రా చేసి తనకు అందజేయడం జరిగిందన్నారు. అయితే నిధులను తాను తీసుకున్నట్లు తాను వాడుకున్నట్లు అధికారులు తనను విధుల నుండి తొలగించారని, తనపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారన్నారు. దీంతో తాను జిల్లా అధికా రులకు పలుమార్లు పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయగా అధికారులు



అనకాపల్లి జిల్లా కేంద్రం నుండి పిడి వచ్చి విచారణ చేయగా విచా రణలో సీసీ హనుమంతు కూడా బాధ్యుడని తెలిసి అధికారులు విచారణలో హనుమంతును కూడా బాధ్యుడిని చేసి అతని నుండి కూడా కాజేసిన నిధులను అధికారులు కట్టించారన్నారు. డబ్బులు కట్టే సమయంలో తీర్మానంలో సైతం సీసీ హనుమంతు సైతం అవుతవకలకు పాల్పడినట్లు నమోదు చేశారన్నారు. ఇరువురు తప్పు చేసినట్లు గుర్తించిన అధికారులు తనను విధుల నుండి తొలగించినప్పుడు సీసీపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సీ సీని విధుల నుండి తొలగించాలని. లేదంటే తన ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరుతున్నా రు. ఈ సమస్యపై జిల్లా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ చేయడం లేదనీ, తనను తొలగించిన అనంతరం తన స్థానంలో గుడివాడ వివో గా, ఈ రాంబాబు ను నియమించారన్నారు. రాజ్యాంగ నిబంధన ప్రకారం కోణం పంచాయతీ వార్డు మెంబర్ గా ఎన్నికైన రాంబాబును ఏ విధంగా వివోగా కొనసాగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఒక ప్రజా ప్రతినిధికి ఉద్యోగాం ఎలా ఇచ్చారో తెలియడంలేదనీ.

ఎన్నికల సమయంలో ప్రభుత్వ వేతనం తీసుకుం టున్నారు ప్రచారానికి వెళ్లిన ప్రచారంలో పాల్గొన్న వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారులు ఒక వార్డ్ మెంబర్గా ఎన్నికై వార్డు మెంబర్ బాధ్యతలు నిర్వహి స్తున్న రాంబాబును ఏ విధంగా రెండేళ్లుగా కొనసాగిస్తున్నారని అతనికి ఏ విధంగా ప్రభుత్వ వేతనం ఇస్తున్నారో అంత చిక్కడం లేదని దీనిపై అధికారులు తక్షణ మే స్పందించి విచారణ జరిపి రాంబాబు పై చర్యలు తీసుకోవడమే కాకుండా, సీసీ హనుమంతు పై చర్యలు తీసుకోవాలని లేదంటే తన ఉద్యోగం తనకు కేటాయి ంచాలని ఆయన కోరారు. లేకుంటే న్యాయపోరాటం చేసేందుకైనా వెనకా డనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# పూలపూలమార్కెట్ తరలింపుపై ఊహాగానాలు..!!

**- రహదారి ప్రక్కన ఉండటమే కారణమా..?**
**- కాంట్రాక్టు దారుల్లో గందరగోళం**
**- నేడు బహిరంగ వేలంపాట**



**ఆనందపురం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** స్థానికంగా ప్రసిద్ధి పొందిన పూలమార్కెట్ తరలింపుపై ఊహాగానాలు ఉధృతమవుతున్నాయి. ప్రస్తుత స్థలాన్ని విడిచి మరొక ప్రదేశానికి మార్చనున్నారనే వార్తలు వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఈ పరిణామాల మధ్య పూల వ్యాపారులు, దినసరి శ్రామికులు, కాంట్రాక్టు దారులు తీవ్ర అయోమయంలో ఉన్నారు. ప్రత్యేకించి, ఈ మార్కెట్ ప్రధాన రహదారి అంచుననే ఉండటం వల్లే మార్పు యోచనలు జరుగుతున్నాయేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాకపోకల రద్దీ అధికమవడం, వాహన సంచారం పెరగడం వల్ల రవాణా అంతరాయాలు కలుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా మార్కెట్‌ను మరొక అనుకూల ప్రదేశానికి తరలించాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. అయితే, ఈ అంశంపై అధికార వర్గాల నుంచి ఎలాంటి స్పష్టమైన ప్రకటన వెలువ డకపోవడంతో అనుమానాలు మరింతగా ముదురుతు న్నాయి. వ్యాపారుల్లో ఆందోళనను పెంచుతున్నాయి. ఈ ప్రభావంతో మార్కెట్‌లో కొనుగోలు, విక్రయ వ్యవహారాలు కొంతమేర మందగించినట్లు తెలుస్తోంది. దినసరి ఉపాధిపై ఆధారపడే పూల విక్రేతలు, చిన్నచిన్న వ్యాపారులు తమ జీవనాధారం దెబ్బతింటుందేమోనన్న భయంతో కలవరపడుతున్నారు. కొత్త ప్రదేశం వినియోగదారులకు సౌలభ్యంగా ఉంటుందా? రవాణా సదుపాయాలు సమృద్ధిగా ఉ ంటాయా? తగిన మౌలిక వసతులు కల్పిస్తారా? అన్న అనేక సందేహాలు కూడా వున్నాయి. ఇదిలా ఉండగా, మార్కెట్ నిర్వహణ హక్కుల కేటాయింపునకు సంబంధించి బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించేందుకుఞ అధికారులు సన్నద్ధమయ్యారు. అయితే మార్కెట్ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడంతో వేలంలో పాల్గొనే కాంట్రాక్టు దారులు సంకోచంతో ముందుకు వస్తున్నట్లు సమాచారం. అనిశ్చిత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నారని తెలుస్తోంది. మరోవైపు, ప్రజాహితం దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వ్యాపారులకు నష్టం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చి స్పష్టతనిచ్చి అపోహలకు తెరదించాలని వ్యాపార వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి. బహిరంగ వేలంపాట అనంతరం ఈ అంశంపై ఏదైనా స్పష్టత వస్తుందేమోనన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# ఆటోలో మరిచిపోయిన విద్యార్హత సర్టిఫికెట్లు

**ఆనందపురం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీ దిబ్బడిపాలెంకు చెందిన బత్తుల గంగరాజు (సన్నాఫ్ అప్పారావు)కు చెందిన ముఖ్యమైన విద్యార్హత సర్టిఫికెట్లు పోయిన సంఘటన చోటుచేసుకుంది. గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం, ఆనందపురంలో తన పదవ తరగతి మార్కుల జాబితా, పదవ తరగతి బదిలీ ధృవపత్రం (టి.సి) మరియు ఇతర అసలు సర్టిఫికెట్లు జిరాక్స్ తీసుకున్న అనంతరం ఆటోలో ఆనందపురం నుండి నీళ్ల కుండీలు వరకు ప్రయాణించాడు. ఈ సమయంలో సర్టిఫికెట్లు ఉన్న ఫైల్‌ను ఆటోలోనే మరిచిపోయినట్లు తెలిపారు. తరువాత గమనించినప్పటికీ సర్టిఫికెట్లు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనలో పడ్డాడు. తను ఎక్కిన ఆటోను గుర్తించేందుకు ఎంతగానో శ్రమపడిన ఫలితం దక్కలేదు. ఈ సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికినట్లయితే వెంటనే క్రింది ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరుతున్నాడు. అలాగే, ఈ విషయమై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9490392948

# నేటి లేఘ దూడ రేపటి పశు సంపద



**పాతపట్నం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం ఏ.ఎస్.కవిటీ గ్రామంలో ఆడ లేఘ దూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా పశు ఘనాభివృద్ధి సంస్థ, శ్రీకాకుళం వారి సౌజన్యంతో నిర్వహించారు.గ్రామానికి చెందిన పాడి రైతులు సుమారు 50 మేలు జాతి లేఘ దూడలను ప్రదర్శనలో పాల్గొనిపించారు. ఆరు నెలల నుండి ఒక సంవత్సరం లోపు ఉన్న దూడలను రెండు విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహించారు. ఉత్తమ లేఘ దూడలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నక్క మార్కండేయులు మాట్లాడుతూ,పశువుల సంరక్షణ మరియు పోషణపై రైతులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాడి రైతుల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా పశు ఘనాభివృద్ధి శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రకాశ్ మాట్లాడుతూ, దూడల నిర్వహణ పద్ధతులపై రైతులకు వివరించి, మేలు జాతి పశువుల పెంపకం ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.సీది గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ బి. శ్రీవాణి మాట్లాడుతూ, లేఘ దూడలే భవిష్యత్తులో పాడి పశువులుగా మారి రైతులకు ఆదాయ వనరులుగా నిలుస్తాయని పేర్కొన్నారు.కొరసవాడ గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ, ఆడ దూడల ఉత్పత్తి పథకం ద్వారా లింగ నిర్ధారిత వీర్యాన్ని ప్రభుత్వం సబ్సిడీపై కేవలం రూ.150కి అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.పోటీలలో పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు, దూడల ఆరోగ్యానికి అవసరమైన ఏలికపాముల మందులు, లివర్ టానిక్‌లను పంపిణీ చేశారు.పోటీలో మొదటి బహుమతిని తూలుగు సంజీవరావు, అంపోలు గోపి గెలుచుకోగా, రెండవ బహుమతిని పెద్దింటి తేజేశ్వరరావు, సదా కృష్ణారావు సాధించారు. మూడవ బహుమతిని గడ్డి ఆనందరావు, తూలుగు మన్మధరావు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షెడ్యూల్ ఏరియా జాబితాను వెబ్ సైట్ లో పెట్టాలని నిరసన



**పార్వతీపురం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** విజయనగరంజిల్లా(పార్వతీపురం మన్యం జిల్లా)లోని షెడ్యూల్ ప్రాంతములను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ లో పొందుపరచమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రజావాజ్యం కేసు నంబరు.32/2026 గా, ప్రధాన న్యాయమూర్తి గారు ఉ త్తర్వులను తేదీ 11/02/2026 న ఇచ్చియున్నందున, ఆ యొక్క తీర్పును అనుసరించి షెడ్యూల్ ప్రాంతంలో జాబితాను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ లో పెట్టమని, సాలూరు మండలం తండ గ్రామపంచాయతీ జగ్గుదొరవలస గ్రామం లో చేయుచున్న న్యాయ పోరాట దీక్షకు మద్దతుగా ఈరోజు పార్వతీపురం మండలం గోచెక్క పంచాయతీ లిడికివలస గ్రామంలో న్యాయపోరాటం దీక్షను ప్రారంభించడం జరిగినది. ఈ దీక్ష కార్యక్రమము గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగినది. ఈ దీక్ష కార్యక్రమమునకు APSAAS & ఐటీడీఏస్ స్వచ్ఛంద సంస్థ మండల గిరిధర్ రావు, ముచ్చల పుష్పరాజ్, శ్రీధరపు రాజు ఈ కార్యక్రమంలో మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు,అరిక ప్రభాకరరావు, ఉర్లక నాగార్జున, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కార్యదర్శి జట్ల బంగారాజు, బుదురువాడ ఎంపీటీసీ వాటక సుందరరావు,అదారు సర్పంచ్ తాడంగి దిబ్బన్న, డి.కే పట్నం సర్పంచ్ సీదరపు ఎర్రప్పదొర,బొడ్డవలస తాడంగివలస టికలోవ సంగందొరవలస కొత్తలిడికివలస గ్రామ ప్రజలుపాల్గొన్నారు. ఈ కార్యక్రమము మొదటి రోజు గా ప్రారంభించడం జరిగింది.

# అప్ గ్రేడ్ కుషాక్ ను విడుదల చేసిన స్కోడా ఆటో ఇండియా



**విశాఖపట్నం, మార్చి 24 ( మనం న్యూస్ ) :** రిఫ్రెష్ మరియు అప్‌గ్రేడెడ్ సరికొత్త కుషాక్ ధరలను స్కోడా ఆటో ఇండియా ప్రకటించడమే కాకుండా, కస్టమర్ డెలివరీలను కూడా ప్రారంభించిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. ఈ ఏడాది జనవరిలో ఆవిష్కరించబడిన కొత్త కుషాక్ విలువ, భద్రత మరియు డ్రైవింగ్ డైనమిక్స్‌లో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పడమే కాకుండా, యూరోపియన్ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే బ్రాండ్ వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తోందన్నారు. సెగ్మెంట్ ఫస్ట్ ఎయిట్ స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, రియర్ సీట్ మసాజర్ మరియు అనేక కొత్త స్టాండర్డ్ ఫీచర్లతో వస్తున్న కొత్త కుషాక్ 1.0 టీ ఎస్ ఐ మరియు 1.5 టీ ఎస్ ఐ వేరియంట్లు, యూరోపియన్ ఇంజనీరింగ్ మరియు 5 స్టార్ భద్రతను భారతీయ రోడ్లపై మరింత చేరువ చేస్తున్నాయి. కొత్త కుషాక్ ఇప్పుడు క్లాసిక్ ప్లస్, సిగ్నేచర్, స్పోర్ట్ లైన్, ప్రెస్టేజ్, మాన్టెకార్లో అనే ఐదు ట్రిమ్స్‌లో లభిస్తుందన్నారు. ఇవి టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్లతో పాటు మాన్యువల్ మరియు రియల్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లను అందిస్తున్నాయి. కస్టమర్లు తమకు నచ్చిన ఎనిమిది రంగులను ఎంచుకోవచ్చు అని చెప్పారు. క్యాండీ వైట్, కార్బన్ స్టీల్, బ్రిలియంట్ సిల్వర్, లావా బ్లూ, డీప్ బ్లాక్ మరియు సరికొత్తగా పరిచయం చేసిన షిమ్లా గ్రీన్, స్టీల్ గ్రే, మరియు చెర్రీ రెడ్ లో అందుబాటులో ఉంటాయన్నారు. స్కోడా ఆటో ఇండియా లో ప్రధాన లక్ష్యం యూరోపియన్ టెక్నాలజీని అందరికీ చేరువ చేయడం అన్నారు. కొత్త కుషాక్ తో మేము ప్రతి వేరియంట్‌లోనూ వాల్యూకి సరికొత్త అర్థాన్ని ఇచ్చాము. పోటీతత్వ ధరలు, మెరుగైన స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు మరియు ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌తో కొత్త కుషాక్ అగ్రగామిగా నిలుస్తుంది.

సెగ్మెంట్ ఫస్ట్ ఎయిట్-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్, రియర్ సీట్ మసాజర్ మరియు ఎంట్రీ వేరియంట్ నుండి అవసరమైన ఫీచర్లను స్టాండర్డైజ్ చేయడం ద్వారా కస్టమర్లకు అద్భుతమైన వాల్యూను అందిస్తున్నామని చెప్పారు.

# ముస్తాబుతో ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**పార్వతీపురం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** గ్రామాల రూపురేఖలను మార్చి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడమే 'ముస్తాబు' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అందరూ పట్ట ణాల్ని చూసి ఇలా ఉండాలని చెబుతారని, కానీ మీ శ్రమదానంతో మీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని ముస్తాబు గ్రామంగా రూపుదిద్దుకున్న కురాసింగి గ్రామానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామాన్ని మరియు పరిసరాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన గ్రామస్తులను, అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో, రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇటువంటి ఘనత మీ గ్రామానికే దక్కిందని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని కితాబిచ్చారు. ముస్తాబు అంటే కేవలం అలంకరణ మాత్రమే కాదని, ఇంటిని, గ్రామాన్ని, పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారి నుండి తప్పుకోవడమే దీని అసలు లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో ఈ గ్రామం జిల్లాలోనే అత్యధిక మలేరియా కేసులు నమోదయ్యే ప్రాంతంగా ఉండేదని, కానీ ముస్తాబు అమలు తర్వాత గత ఐదు నెలలుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఇది ఒక సామాజిక విప్లవమని ఆయన అన్నారు. మలేరియా రహిత గ్రామంగా ఒక రికార్డు అని ప్రశంసించారు. గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే సంప్రదించడానికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, ఎంబీబీఎస్ డాక్టర్ల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అనారోగ్యం బారిన పడితే సంచి వైద్యులు, భూత వైద్యుల దగ్గరకో వెళ్లరాదని, వైద్య సిబ్బంది ప్రజల ఫోన్ కాల్స్‌కు వెంటనే స్పందించి సేవలు అందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సృష్టిలో ఆడ, మగ సమానమేనని, అందుకే వివాహ వయసు వచ్చినంతవరకు ఆడ పిల్లలను చదివించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు జరిపించరాదని, ఒక వేళ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మాయిలు స్వశక్తిపై నిలబడేలా వారిని తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. కురాసింగి గ్రామంలో గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో నిర్వహించుకున్న 'గ్రామ ముస్తాబు' కార్యక్రమం కంటికి పండువలా జరిగిందన్నారు. కురుపాం నియోజక వర్గం లోని గ్రామాలు అత్యంత పరిశుభ్రంగా ఉండటం వల్ల ఎటువంటి వ్యాధులు దరి చేరవని, ఈ మార్పుకు కలెక్టర్ శ్రీకారం చుట్టిన 'ముస్తాబు' కార్యక్రమమే కారణమని కొనియాడారు.

# ప్రారంభమైన బిజెపి శిక్షణా తరగతులు



**మాడుగుల , మార్చి 24 ( మనం న్యూస్ ) :** బిజెపి దేశ వ్యాప్త కార్యక్రమంలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం బుధవారం సాయంత్రం మాడుగులలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించ చనున్నారు. దేశవ్యాప్తంగా మండల స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 90 రోజులు పాటు గ్రామాలలో కార్యకర్తలు చేపట్టవలసిన కార్యక్రమాలు , రాష్ట్రంలో బిజెపి చేస్తున్న కార్యక్రమాలు, సోషల్ మీడియా విధివిధానాలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వంటి వాటిపై తొలిరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కార్యకర్త సభ్యులు డాక్టర్ జీవీ సత్యనారాయణ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మనకి బాత్ కార్యక్రమం సద్వినియోగ పరచుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియా కన్వీనర్ కొణతాల ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్న భారతి కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మేలిపాక స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్టా గంగయ్య, మండల సంతోష్ సుబ్బలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్, వడ్డాది వరలక్ష్మి, గొల్లవిల్లి రాజేష్, రాజు, పి నాగేంద్ర, చల్లా సత్యనారాయణ, ఎస్ వెంకటరాజు, ఎం చాయారం, అప్పారావు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కారం చూపాలి



ఒకటి తరువాయి

**శ్రీకాకుళం , మార్చి 24 ( మనం న్యూస్ ) :** పబ్లిక్ గ్రీవెన్స్‌లో స్వీకరించిన ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు చేపట్టి, ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పారదర్శకంగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కలిసి ఎస్పీ గారు పీజీఆర్ఎస్ ఫిర్యాదులు,విజిబుల్ పోలీసింగ్,ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు, కార్యాలయ పరిపాలన విధానం మరియు కోర్టు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పరిపాలన మరియు పోలీసు సిబ్బందికి సంబంధించిన అన్ని అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ ఆఫీస్ విధానం ప్రకారం జరగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ల పనితీరును డీఎస్పీ, సీఐ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామాలలో సందర్శనలు నిర్వహించి, ప్రజలతో మమేకమై ముఖ్య కూడళ్లలో 'నారీ శక్తి - సంకల్పం' పేరిట మహిళలు, బాలికల భద్రత, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.బాణాసంచా తయారీ, విక్రయాలు మరియు నిల్వ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించి, నియమ నిబంధనలు, అనుమతులు మరియు లైసెన్సులను కచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారుముఖ్యమైన కేసుల దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించి, నిర్ణీత కాలవ్యవధిలో కోర్టులో అభియోగ పత్రాలు (చార్జ్‌షీట్లు) దాఖలు చేయాలని ఆదేశించారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను తక్షణమే అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్ఫోర్స్‌మెంట్ చర్యల్లో భాగంగా హెల్మెట్ ధారణపై విస్తృత అవగాహన కల్పించి, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియుఓపెన్ డ్రింకింగ్‌పై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ,డీఎస్పీలు వివేకానంద,లక్ష్మణరావు, గోవిందరావు వ్యాప్త ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.